VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 90

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 4 సెప్టెంబర్ 2026



# జనసేనాని జన్మదిన వేడుకలు అదరహో






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలు డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యాలయంలో కేక్ కట్ చేసి,నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాదివాడ రాము,వీర మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా మునగా నాగేశ్వరావు



**కర్నూలు,కలంకౌంటర్ :** నెల్లూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం (2026 28 సంవత్సరాలకు గాను) అధ్యక్షుడిగా మునగా నాగేశ్వరావు ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ శ్రీ టీజీ వెంకటేష్ ,ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య గచేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ఎస్సై కాకునూరి మాల్యాద్రి రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఒంగోలులోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఒక గర్భిణీ స్త్రీ కి డెలివరీ నిమిత్తం అత్యవసరంగా అరుదు గ్రూపు అయిన ఒ నెగిటివ్ రక్తం అవసరం అని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యుడు కందుకూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన నెల్లూరు సిఐడిలో ఎస్సైగా పనిచేస్తున్న కాకునూరి మాల్యాద్రి రెడ్డి వెంటనే స్పందించి కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి స్వచ్ఛందంగా గురువారం రక్తదానం చేసారు. ఆపద సమయంలో ఆదుకొని అత్యంత అరుదు గ్రూపు అయిన ఒ నెగిటివ్ రక్తదానం చేసిన మాల్యాద్రి రెడ్డి కి పేషెంట్ తరుపు బంధువులు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ మాలాద్రి రెడ్డి గతంలో కూడా అనేకసార్లు రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడారని యువత అందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆరోగ్యవంతమైన యువత అందరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకోవాలని కోరారు.

# కూనపురెడ్డి ప్రసాద్ కు మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఘన నివాళులు..




**మచిలీపట్నం, కలంకౌంటర్ :** మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యునిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా 50 సంవత్సరాలు న్యాయ వ్యవస్థలో సేవలు అందించిన కూనపురెడ్డి వీర వెంకట సత్య ప్రసాద్ (నాని బాబు ) కి గురువారం మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు ఉపాధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి సర్వా లలిత కుమారి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ లో ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదు గురించి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో పబ్లిక్ ప్రాజెక్టు ఉండదు పనిచేసి పదవికి వన్నె తెచ్చారని అన్నారు. విజయవాడ ఏసీబీ కోర్టు మచిలీపట్నం ఎక్సైజ్ కోర్టులో పబ్లిక్ పాసిక్యూటర్ గా సమర్థవంతమైన ప్రతిభను చూపారని అన్నారు. 2011లో పదవీ విరమణ చేసిన తర్వాత 15 సంవత్సరాలు పాటు మచిలీపట్నం భార్ అసోసియేషన్ లో సభ్యునిగా కొనసాగుతూ అనేకమంది జూనియర్ న్యాయవాదులకు క్రిమినల్ కేసుల్లో మెలకువలను నేర్పించారని అన్నారు. కూనపరెడ్డి ప్రసాద్ ఆజాతశత్రువుగా అందరి మన్ననలు పొందారని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరసా మధుసూదనరావు,మట్ట రామదాసు, సీనియర్ న్యాయవాది పి.అమరేశ్వరరావు కూనపురెడ్డి గురించి ప్రసంగించారు. అనంతరం న్యాయవాదులు అందరు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జీ.వీ.ఎల్ నరసింహారావు సుధాబత్తుల మల్లేశ్వరరావు,వడ్డీ జితేంద్ర, కొట్టే రఘురాం, ఏ.సత్యనారాయణ, సిద్ధినేని సాయిబాబు, పుప్పాల కామేశ్వరరావు, అడపా మురళి తో పాటు మహిళా న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# తాటి విత్తనాలు నాటిన నాగేంద్ర బాబు



**బాపట్ల,కలంకౌంటర్ :** అటవీశాఖ ఆధ్వర్యంలో సూర్యలంక బీచ్ పొగురు దిబ్బ వద్ద బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ల తో కలసి సూర్యలంక బీచ్ దిబ్బ వద్ద ప్రాంతంలో తాటి విత్తనాలు నాటుతున్న ఏ పి గ్రీన్ సొసైటీ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ కొణిదల నాగేంద్రరావ్ (నాగబాబు) ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఏ.హరి కుమార్, అటవీ శాఖ అధికారులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్వమ్మ ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి-- ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు,కలంకౌంటర్ :** ఉలవపాడు మండలం చాకిచెర్ల గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన నాగర్వమ్మ కొలుపులకు..... కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారు ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నేతలు ఎందేటి శ్రీను, భాస్కర్, తాడితోటి రవి, రఘురామయ్య, రవి, ప్రసాదు, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో వైభవంగా 'శ్రీకృష్ణ జన్మాష్టమి' వేడుకలు..



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ గాయత్రి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నాడు "గాయత్రి భవన్-3" (శ్రీ గాయత్రి ఒలింపియాడ్ స్కూల్) మరియు "గాయత్రి భవన్-5" (శ్రీ గాయత్రి ఈ-టెక్నో స్కూల్) రెండు విద్యాసంస్థ ప్రాంగణంలో 'ప్రీ శ్రీకృష్ణ జన్మాష్టమి' వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాలు గోకుల సమానంగా ముస్తాబయ్యాయి. విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధల వేషధారణలతో (ఫ్యాన్సీ డ్రెస్) అలరించారు. చిన్నారి కృష్ణుల వేణుగానాలు, రాధల నృత్యాలు, చిన్నారుల చిలిపి చేష్టలు మరియు ఉట్టి కొట్టే (ఉట్టి ఉత్సవం) సంబరాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సమర్పించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కృష్ణాష్టమి భజనలు మరియు నృత్య రూపకాలు విశేష ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. ఈ వేడుకల్లో పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు లిమేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్. భరద్వాజ్ లి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు మన సనాతన సంస్కృతి, సాంప్రదాయాలు, శ్రీకృష్ణుడి జీవితం నుండి నేర్చుకోవాల్సిన ధర్మం, ప్రేమానురాగాలు మరియు నిర్మోహమాట భాగస్వామ్యాల విలువలను వివరించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.

కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672



**తిరువూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నేడు బాధ్యతల్ని స్వీకరించిన జి.గురుప్రకాశ్.. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏ.కొండూరు ఎస్సై గంధం మహాలక్ష్ముడు..**

–తిరువూరు ,కలంకౌంటర్ :





# వాసవి నిజపాద ప్రతిష్టాపన దృశ్యాలు

–వాసవి పెనుగొండ,కలంకౌంటర్ :

# జయహో..జనసేనాని

## అంగరంగ వైభవంగా పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలు

- భారీ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు
- మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీకి మంచి పట్టున్న మచిలీపట్నం లో జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి,వేలాది మంది సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ట్రాక్టర్లు,వందల సంఖ్యలో మోటార్ సైకిళ్ళ తో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.భారీగా తరలి వచ్చిన జనసైనికులకు విందు ఏర్పాటు చేశారు.ర్యాలీకి పోలీసులు అనుమతి లేదని అడ్డుకున్నప్పటికీ మాజీ కార్పొరేటర్ కొట్టే వెంకట్రావు, వాలిశెట్టి తిరుమలరావు,వాలిశెట్టి మల్లి, సర్పంచ్ గళ్ళ తిమోతి,చిలంకుర్తి పృధ్వీ ప్రసన్న,ఆర్ రామ్మోహనరావు ,జనసేన నాయకులు,కార్యకర్తలు బైఠాయించి లెక్కచేయకుండా అనుమతి ఇచ్చే వరకు ఇక్కడే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.దీనితో పోలీస్ అధికారులు పరిస్థితి గమనించి అనుమతి ఇచ్చారు.అనంతరం జరిగిన సభలో జనసేన నాయకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ ర్యాలీని అడ్డుకోవడం పట్ల బహిరంగంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.పార్టీ బలోపేతం కోసం,పవన్ కళ్యాణ్ ఆదేశాలు పాటిస్తామని ,పదవులు ఆశించడం లేదని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రాము, మాజీ కార్పొరేటర్ కొట్టే వెంకట్రావు,వాలిశెట్టి తిరుమలరావు, వాలిశెట్టి మల్లి, వాలిశెట్టి విమనీష్,చిలంకుర్తి పృధ్వీ ప్రసన్న, గళ్ళ తిమోతి, డాక్టర్ మాధవి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంతం గజేంద్ర, ఆర్ రామ్మోహనరావు,సాయన శివయ్య, తదితరులు ప్రసంగించారు.

# విద్యార్థులలో నైతిక విలువలు పెంచుదాం

## –డాక్టర్ వడ్లమూడి జయచంద్ర







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వేమూరి వెంకటసుబ్బయ్య మరియు కుదరవల్లి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో గుర-ువారం మచిలీపట్నం 17వ డివిజన్లోని బ్రిగేడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 10 వేల రూపాయలు ఖరీదు చేసే నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ వేమూరి వెంకట రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ వడ్లమూడి జై చంద్ర మాట్లాడుతూ పిల్లలను ప్రాథమిక పాఠశాల దశ నుండి నైతిక విలువలతో పెంచాలని అన్నారు. ఉత్తమ సమాజం కోసం విద్యార్థులు పునాదిరాళ్లని అన్నారు. విద్యార్థులలో విలువలు పెంచడంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమైక్యంగా కృషి చేయాలని అన్నారు. ట్రస్ట్ కన్వీనర్ వేమూరి వెంకట రమేష్ మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో నిరుపేదల పిల్లలు చదువుకునే పాఠశాలలను గుర్తించి వారికి చేయూతనందిస్తున్నామని తెలియజ ేశారు. మచిలీపట్నం ద్వారా తమ సంస్థలకు గుర్తింపు వచ్చిందని అందుకు తిరిగి మచిలీపట్నానికి సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలి యజేశారు. ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తమ సంపాదనలో కొంత సమాజానికి అందించాలని అన్నారు. విద్యార్థి దశనుండే సేవా తత్పరత నేర్పించాలని సూచించారు. వెలుగు ఫౌండేషన్ అధినేత చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు అందుబాటులో ఉన్న ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పకృతి పర్యావరణకు కృషి చేయాలని అన్నారు. వెలుగు ఫౌండేషన్ ద్వారా మృతించిన వెంగళ వెంకయ్య క్యాలెండర్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాగంటి రమణ, మాటూరి రాజేష్, లంకి శెట్టి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు. రాబోయే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని వేమూరి రమేష్ ఉపాధ్యాయులు అందరికీ పెన్నులు పంపిణీ చేశారు.


# కనబడుట లేదు - ఆచూకీ తెలియజేయగలరు



నల్లమిల్లి కళ్యాణ్

గౌరవనీయులైన గ్రూపు సభ్యులకు నమస్కారం.

నా పేరు నల్లమిల్లి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్, రాజమండ్రి.

ఫోటోలో కనిపిస్తున్న నల్లమిల్లి కళ్యాణ్ అనే వ్యక్తి 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఏలూరులో కనిపించకుండా పోయారు. ఈయన నా అన్నయ్యగారి కుమారుడు.

ఇటీవల 2026 ఆగస్టు 6వ తేదీన ఆయన తల్లి (నా వదినగారు) కాలం చేశారు. ఆ తరువలో కళ్యాణ్ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కావున, నల్లమిల్లి కళ్యాణ్ ఎక్కడైనా కనిపించినా, ఆయనకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినా, దయచేసి వెంటనే క్రింది ఫోన్ నంబర్‌కు సమాచారం అందించగలరు.

**సంప్రదించవలసిన వ్యక్తి:**

**నల్లమిల్లి సుబ్బారావు**
రాజమండ్రి

సెల్: **7981715014**

మీ సహకారం ఒక కుటుంబానికి ఎంతో విలువైనది.
దయచేసి ఈ సమాచారాన్ని వీలైనంత ఎక్కువ మందికి చేరవేయగలరు.



# వివాహ మహోత్సవ శుభాకాంక్షలు



ముత్యాల పందిరిలో...
వేద మంత్రాల సాక్షిగా
మూడు ముళ్లు...
ఏడు అడుగుల
బంధంతో...
ఒకటవుతున్న

**భువన్**
**సునయన**

వివాహ బంధం
నిండు నూరేళ్లు
సుఖ సంతోషాలతో...
ఆయురారోగ్యాలతో
విలసిల్లాలని
కోరుకుంటూ
వివాహ మహోత్సవ
శుభాకాంక్షలు

**సిహెచ్ రవికుమార్** చీఫ్ ఎడిటర్
కలం కౌంటర్ దినపత్రిక


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com